హదీసు 38 الحديث

## అల్లాహ్ ప్రేమ మరియు ఆయన
# మిత్రుత్వం

عَنْ أَبِي هُرَيْرَة (رَضِيَ اللهُ عَنْهُ) قَالَ: قَالَ رَسُول اللَّهِ (صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ) إنَّ اللَّهَ تَعَالَى قَالَ: "مَنْ عَادَى لِي وَلِيًّا فَقْد آذَنْتهُ بِالْحَرْبِ، وَمَا تَقَرَّبَ إلَيَّ عَبْدِي بِشَيْءٍ أَحَبَّ إلَيَّ مِمَّا افْتَرَضْتُ عَلَيْهِ، وَلَا يَزَالُ عَبْدِي يَتَقَرَّبُ إلَيَّ بِالنَّوَافِلِ حَتَّى أُحِبَّهُ، فَإِذَا أَحْبَبْتُهُ كُنْت سَمْعَهُ الَّذِي يَسْمَعُ بِهِ، وَبَصَرَهُ الَّذِي يُبْصِرُ بِهِ، وَيَدَهُ الَّتِي يَبْطِشُ بِهَا، وَرِجْلَهُ الَّتِي يَمْشِي بِهَا، وَإِنْ سَأَلَنِي لَأُعْطِيَنَّهُ، وَلَئِنْ اسْتَعَاذَنِي لَأُعِيذَنَّهُ".

رَوَاهُ الْبُخَارِيُّ [رقم:٦٥٠٢].

## పదాల విశ్లేషణ

وَلِيًّا 'వలియ్యన్' :
మిత్రుడు, మోమిన్ మరియు భయభక్తి కలిగిన వాడు.

آذَنْتُهُ 'ఆజన్‌తు హు' :
(క్రియ) : నేను ప్రకటించాను అతనితో.

اِفْتَرَضَ 'ఇఫ్‌తరజ' :
(క్రియ) : విధించాడు, విధిగా చేసాడు.

كُنْتُ سَمْعَهُ 'కుంతు సమ్అహు'
నేను అతని చెవిగా మారిపోయాను : అనగా పూర్తి అవయువాలను పాపకార్యాల నుండి కాపాడుకోవాలి.

## అనువాదం

హజ్రత్ అబూ హురైరా (رضي الله عنه) కథనం: దైవ ప్రవక్త (ﷺ) ఉపదేశిస్తున్నారు: " నిస్సందేహంగా అల్లాహ్ చెబుతున్నాడు: "ఎవరైనా నా మిత్రునితో శతృత్వం వహిస్తే నేను అతనిపై యుద్ధాన్ని ప్రకటిస్తున్నాను. నా దాసుడు ఏ వస్తువులతోనైతే నాకు దగ్గరవుతున్నాడో వాటిలో అన్నిటికంటే ఇష్టమైనవి ఏమిటంటే నేను అతనిపై విధి(ఫర్జ్‌లు)గా విధించినవే. ఇంకా 'నవాఫిల్' (స్వచ్ఛంద ఆరాధనల) ద్వారా నా దాసుడు నాతో సమీపిస్తూనే వుంటాడు. చివరికి నేను అతన్ని ప్రేమించ సాగుతాను. ఎప్పుడైతే నేను అతన్ని ప్రేమిస్తానో అప్పుడు నేను అతని చెవి నైపోతాను దాని ద్వారా అతను వింటుంటాడు. ఇంకా అతని కన్ను అయిపోతాను దాని ద్వారా అతను చూస్తాడు. ఇంకా నేను అతని చెయ్యి నైపోతాను దాని ద్వారా అతను పట్టుకుంటాడు. మరి అతని కాలు నైపోతాను దాని ద్వారా అతను నడుస్తాడు. ఒకవేళ అతను నన్ను ఏదైనా అడిగితే నేను తప్పకుండా అతనికి ప్రసాదిస్తాను. ఒకవేళ అతను నన్ను శరణు కోరితే నేను ఖచ్చితంగా అతన్ని నా శరణులో తీసుకుంటాను".

---

**పుస్తక సూచనలు**

**సహీహ్ బుఖారీ- 6502.**
తెలుగు రియాజుస్సాలిహీన్ - 1, పేజి 549, హ387.
(సహీహ్ బుఖారీ, ప్రేమైక వచనాల ప్రకరణం)

## హదీసు ప్రయోజనాలు

1. అల్లాహ్ యొక్క మిత్రుత్వం నిరూపించబడింది. అంటే అల్లాహ్ యొక్క మిత్రులు. మిత్రుత్వం అనేది విధులను పాటించినప్పుడు **'నఫిల్'** కర్మలు చేసినప్పుడు దక్కుతుంది.

2. అల్లాహ్ మిత్రుల కటాక్షాలు. దేనికంటే వారితో ఎవరైన శతృత్వానికి పాల్పడితే అల్లాహ్ యుద్ధము ప్రకటిస్తున్నాడు.

3. అల్లాహ్ మిత్రులతో శతృత్వం 'హరాం'. అది పెద్దపాపాలలోనిది. ఎందుకంటే దాని గురించి యుద్ధము ప్రకటించబడింది.

4. అల్లాహ్ యొక్క మిత్రులతో స్నేహం అల్లాహ్ మిత్రుత్వానికి కారణమవుతుంది.

5. పాపాలకు పాల్పడేవాడు అల్లాహ్‌తో యుద్ధము చేసేవాడవుతాడు.

6. 'ఫరాయిజ్'(విధులు) అల్లాహ్ యందు ఎంతో ఇష్టపరమైనవి 'నవాఫిల్' కంటే. దీనికి ఆధారం: 'నా దాసుడు ఏ వస్తువులతోనైతే నాకు దగ్గరవుతున్నాడో వాటిలో అన్నిటికంటే ఇష్టమైనవి ఏమిటంటే నేను అతనిపై విధి(ఫర్జ్‌లు)గా విధించినవే'.

7. కొన్ని సార్లు మనిషి ఆరాధనాల వల్ల ఆస్థాయికి చేరుకుంటాడు (అక్కడ) అతని యొక్క ప్రశ్నను అతని ప్రభువు వృధా చేయడు.

8. అల్లాహ్ యొక్క మిత్రుత్వం నిరూపించబడింది. మరి ఎవరైతే అల్లాహ్ యొక్క మిత్రత్వాన్ని పొందుతాడో అతన్ని సన్మార్గుడ్ని చేస్తాడు అతని వినికిడిలో, దృష్టిలో, పట్టుత్వములో, మరియు నడకలో.

9. అల్లాహ్ యొక్క ప్రతిఫలము కొన్నిసార్లు కోరినదాన్ని అంగీకారయోగ్యముతోను, మరియు భయము నుండి శాంతియుతంగాను వుంటుంది.

10. ఎవరైతే పేర్కొనబడిన స్థాయికి చేరుకుంటాడో అతను 'ముస్తజాబుద్దావాత్' (ప్రార్థనల ఆమోదయోగ్యుడు) అవుతాడు.

11. ఇందులో 'ఇత్తిహాదీయుల'ను ఖండించడం జరిగింది. దీనికి ఆధారం: 'అతను నన్ను ఏదైనా అడిగితే నేను తప్పకుండా అతనికి ప్రసాదిస్తాను. ఒకవేళ అతను నన్ను శరణు కోరితే నేను ఖచ్చితంగా అతన్ని నా శరణులో తీసుకుంటాను'. 'ఇత్తిహాదీయులు' అంటున్నారు: "అల్లాహ్, దాసుడు, ఇద్దరు ఒకటైపోతారు అని". దీనికి జవాబు హదీసులో అడిగేవాడు, ప్రసాదించేవాడు, వేరు వేరు అని తెలుస్తుంది.